
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 20 డిసెంబర్ 2022





ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు :జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం నగరంలోని విద్యుత్ భవన్ లో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీని ఎస్ ఇ వెంకటసుబ్బయ్య తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ విద్యుత్ వినియోగం పై అవగాహన కలిగి విద్యుత్ పొదుపు చర్యలు పాటించడం ద్వారా పరోక్షంగా పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు విద్యుత్ మరింత అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రతిఒక్కరూ విద్యుత్ పొదుపు చర్యలు పాటిస్తూ విద్యుత్ వధాను అరికట్టి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సహకరించాలని సూచించారు. ఈ ర్యాలీలో ఎస్ ఈ వెంకటసుబ్బయ్య, ఈఈలు సోమశేఖర్ రెడ్డి, జయ కష్ణారెడ్డి, కష్ణ ప్రసాద్, పరంధామయ్య, బాలచంద్ర, విద్యుత్ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు :'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, సంయుక్త కలెక్టర్ ఆర్. కూర్మానాథ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మలతో కలిసి పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని అర్జీలు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి వస్తుంటారన్నారు. వారి అర్జీలను సానుకూల దక్పథంతో పరిశీలించి సముచిత రీతిలో నిర్దిష్టమైన గడువులోగా పరిష్కరించాలన్నారు. అనంతరం " గుడ్ గవర్నెన్స్ వీక్ " పై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. సంయుక్త కలెక్టర్ ఆర్. కూర్మానాథ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, నుడా వైస్ ఛైర్మన్ టి బాపిరెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ సుధాకర్ రావు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ, మెప్మా, డ్వామా పిడి లు సాంబశివ రెడ్డి, రవీంద్ర, వెంకట్రావు, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పెంచలయ్య, డిఎస్ఓ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు, అధికారులు

కార్పొరేషన్‌లో అర్జీలు స్వీకరణ

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, నిర్దేశించిన సమయంలోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ హరిత అధికారులకు సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదుదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించి గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : డిఎస్‌పి డి. శ్రీనివాసులరెడ్డి సారథ్యంలో బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిఐ శ్రీరాములు నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు నగరంలోని రామలింగాపురం ప్రాంతంలో పేకటస్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 9 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. రూ. 3 లక్షల 25 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ప్రముఖ వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

లీగల్ కేసులు పరిష్కరించండి

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగానికి సంభందించిన లీగల్ కేసుల పరిష్కారానికి అవసరమైన అన్ని దస్త్రాలను సకాలంలో సిద్ధంచేసి, వీలున్నంత త్వరగా కేసులు పరిష్కారం అయ్యేలా అధికారులు స్పందించాలని కమిషనర్ హరిత సూచించారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్షను సోమవారం నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు :రైతులకు జగ్గన్న భూ హక్కు పత్రాలను సోమవారం ఎంయల్ఎ మహీధర్ రెడ్డి, సబ్ కలెక్టర్ శోబిక అందజేశారు. జగనన్న శాశ్వత భూ హక్కు. రీ సర్వే పూర్తయిన గ్రామాల రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందించారు. కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా భూ హక్కు పత్రాలను అందజేశారు.

'ఆప్కో సంస్థలకు కేటాయించిన భూమిని

చేనేత రంగం అభివృద్ధికి ఉపయోగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక వేదాయ పాళెం ప్రాంతంలోని సర్వే నెంబరు 10/3లో 6 ఎకరాల 90 సెంట్ల భూమిని చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మాత్రమే వినియో గించాలని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రతినిధి వర్గం డిమాండ్ చేసింది. సోమవారం స్పందన కార్యక్రమంలో ఈ మేరకు చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు కటికాల వెంకటేశ్వర్లు, చంద్ర రాజగోపాల్ తదితరులు కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబును కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1977లో అప్పటి కలెక్టర్ అర్జున్‌రావు ఆప్కో సంస్థలకు కేటాయించారని, ఆ భూమిని చేనేత రంగం అభివృద్ధి కోసమే వాడుకోవాలని సూచించారన్నారు. ఆ క్రమంలో చేనేత అభివద్ధికి సంబంధించి డివిజనల్ మార్కెటింగ్ కార్యాలయం, వస్త్ర నూలు గోడౌన్లు ,ఎగుమతి కార్యాలయం బ్రాంచి కార్యాలయాలు ,ఏడి హ్యాండ్లూమ్ నాబార్డ్ కార్యాలయం, చేనేత బజారు పండగల సందర్భంగా ఎగ్జిబిషన్ కి ఈ స్థలాన్ని ఉపయోగించు కోవాలని ఇతర సంస్థలకు కేటాయించడం అన్యాయమన్నారు. ఈ స్థలాన్ని చేనేత రంగం అభివృద్ధికి మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : కాకాణి

ప్రజాశక్తి వెంకటాచలం :విద్యార్థులు చదవు తోపాటు క్రీడల్లోనూ రాణిం చాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని సోమవారం నిడిగుంట పాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి విద్య తో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. నాణ్యమైన విద్య ను అందించాలనే లక్ష్యంతో మన బడి నాడు – నేడు కార్యక్రమం క్రింద పాఠశాలల అభివద్ధి పై దష్టి సారించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఎంపిడిఓ సుస్మిత, మండల విద్యా శాఖ అధికారి పార్థసారథి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఆర్థిక చేయూత

జగనన్న ఇంటి నిర్మాణ పథకం కింద ఎస్‌సటి లబ్ధిదారులకు ఆర్థిక చేయూత కింద ఒక్కొక్క లబ్ధిదారునికి రూ. 15 వేల చెక్కులను పంపిణీ సోమవారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మలోల, ఎంపిడిఓ సుస్మిత, తహసీల్దార్ నాగరాజు, గహ నిర్మాణ శాఖ డిఈ వరప్రసాద్, ఏఇ వెంకటేశ్వర్లు, ఎంపీపీ మంద కవిత మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘాల నాయకులు

'మాండూస్' బాధిత రైతులను ఆదుకోవాలి

కలెక్టర్‌కు రైతు సంఘాలు విజ్ఞప్తి

ప్రజాశక్తి నెల్లూరు

జిల్లాలో మాండూస్ తుఫాను వల్ల జిల్లా వ్యాప్తంగా వరి, మెట్ట ప్రాంతాల్లో మినుము, పొగాకు, పత్తి, మిరప పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో ఆయా రైతులు, కౌలు రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని రైతు సంఘాల నాయకులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం 'స్పందన'కు హాజరైన ఎపి రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం, జిల్లా కమిటీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ తుపాన్ కారణంగా వరి నారుమళ్లు, వరి పైర్లు దెబ్బతిని నష్టపోయిన్నారు. మెట్ట ప్రాంతాల్లో పొగాకు, మినుము, పత్తిపైర్లు దెబ్బతి న్నాయన్నారు. ఇన్ని రోజులైనప్పటికీ ఇంతవరకు కనీసం నష్టాలను ప్రభుత్వం అంచనా వేయకపోవడం దారుణమన్నారు. ఒక్కో ఎకరాకు వరి రైతు సుమారు రూ. 25 వేల వరకూ నష్టం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలో కౌలు రైతులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. నష్టాలు వచ్చి నప్పుడు ప్రభుత్వం అందజేసే పరిహారం భూ యజమానికే పోతుం దన్నారు. అందుకు కారణం కౌలు రైతులకు, కౌలు దారులు గుర్తింపు కార్డులు లేకపోవడం ప్రధాన కారణం అన్నారు. అందువల్ల కౌలు రైతులును వెంటనే గుర్తించి, కౌలు రైతు గుర్తింపు కార్డు ఇచ్చి ఆర్థిక స హాయం వారికి అందేటట్లు చేయాలని కోరారు. దాదాపు జిల్లాలో 60వేల మంది వరకు కౌలు రైతులు ఉన్నారని,వారికి కార్డులు లేనందువల్ల ప్రభుత్వం చకటించిన ఏ రాయితీ కూడా రాకుండా పోతుందన్నారు. రైతుల సమస్యను గుర్తించి న్యాయం చేయాలని కోరారుమాండూస్ తుఫాను వలన జరిగినటువంటి నష్టాలు అన్నిటిని కూడా వెంటనే రికార్డు చేయించాలని,కౌలు రైతు లకు కార్డులు లేనందున ఎవరైతే నిజమైన కౌలు రైతుగా వున్నారో వారికి అందజేయాలన్నారు వరి పైరుకు ఎకరాకు రూ.25000.లు పరిహారం అందజేసి ఆదుకోవాలన్నారు. పంటలు భీమా అమలు చేయాలన్నారు. ఎరువులు, విత్తనాలు పూర్తి సబ్సిడీతో ఇవ్వాలి. 5. పొగాకు, పత్తి, మిర్చి పంటలకు కనీసం వారికి ఎకరాకు రూ.10000.లు పరిహారం ఇవ్వాలని కోరారు రైతులను అందర్నీ గుర్తించి వారందరికీ వెంటనే కౌలు దారుల ధ్రువీకరణ పత్రాలు అందజేసే ఆదుకోవాలన్నారు. రైతు సంఘం చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఇటీవల సంభవించిన మాండూస్ తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. సోమవారం మండలంలోని నరుకూరు సెంటర్లో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘం సిపిఎం, సిఐటియుల అధ్వర్యంలో తుపాన్ బాధితులను ఆదుకోవాలని కోరుతూ నిరసన చేపట్టారు.



తోటపల్లి గూడూరు మండలంలో..

సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సీఐటీయు నాయకులు మారుబోయిన రాజా తదితరులు పాల్గొన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కాల్తిరెడ్డి రమణమ్మ, పచ్చ మధు, రైతు సంఘం మండల కార్యదర్శి వేగూరు శంకరయ్య, సీపీఎం నాయకులు గంధం వెంకటేశ్వర్లు, రావుల రమణయ్య, నరుకూరు సెంట్రో ఆటో యూనియన్ కమిటి సభ్యులు వెంకట శేషయ్య ,గోపీ, మనోహర్, కనకయ్య, యాసిన్ బాషా, గూడ్స్ షెడ్ ముఠా వర్కర్స్ అన్నం పరశురామయ్య, వేగూరు వెంకటేష్ నాశీన నారాయణ పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓట్ల విచారణ

కందుకూరు :సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహశీల్దార్ ,ఎపిడిఒకు ఎంఎల్‌సి ఓట్ల విచారణలో పారదర్శకత పాటించాలి వినతిపత్రం అందజేశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కొత్త ఓట్లు చేర్పులు, విచారణ తదితర అంశాలపై చర్చించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్‌ఏ గౌస్, నాయకులు ఎం ప్రసాద్ తదతరులు వినతిపత్రం అందజేసినవారిలో ఉన్నారు.



మానసికోల్లాసానికి క్రీడలు దోహదం


ప్రజాశక్తి-నెల్లూరు :మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని ఆదాని కష్ణపట్నం పోర్టు సిఇఒ సంజయ్ కోత పేర్కొన్నారు. సోమవారం అదాని కష్ణపట్నం పోర్టు పరిపాలన భవనంలో క్రీడల పోటీలను జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పనిచేసేందుకు ఆటల పోటీలు ఎంతగానో ఉపయో గపడతాయన్నారు. అలాగే క్రీడల వలన మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు .పోర్ట్ లో పనిచేసే ఉద్యోగులు కార్మికులు ఈ ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ పోటీలు చెస్, క్యారమ్స్, రన్నింగ్ రేస్, క్రికెట్ ,బ్యాట్మెంటన్ ,తదితర విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహిత శకావత్ ,గణేష్ శర్మ ,భాను ప్రకాష్ ,డిజిఎం శ్రీనివాస్ , ప్రణీత్, పుచ్చలపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



వన్ నేషన్..వన్ గ్యాస్ గ్రిడ్ పనులపై

ఎంపి 'వేమిరెడ్డి' ప్రశ్న

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : వన్ నేషన్ వన్ గ్యాస్ గ్రిడ్ పథకం కింద 33,500 కిలోమీటర్ల మేర సహజవాయువు పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం వాస్తవమేనా అయితే ఈ పనులు ఎప్పటికీ పూర్తి కానున్నాయో తెలియజేయాలంటూ పార్లమెంట్‌లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లిఖితపూర్వక ప్రశ్న లేవనెత్తారు. ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర మంత్రి రామేశ్వర్ మాట్లాడుతూ గ్యాస్ గ్రిడ్ కింద పెట్రోలియం, సహజవాయువు నియంత్రణ మండలి దేశం మొత్తం మీద 33,603 కిమీ పైపులైన్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అను మతిచ్చిందన్నారు. ఈ పైపు లైను ఏపిలోని కాకినాడ విజయవాడ–నెల్లూరు సహజ వాయువు పైప్‌లైన్ జాతీయ గ్యాస్ గ్రిడ్‌లో ఒక భాగంగా ఉందన్నారు. దీనికి సంబంధించిన అనుమతులు 2018లో ఐఎంసి లిమిటెడ్ యాజమాన్యానికి ప్రభుత్వం ఇచ్చిందన్నారు.



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి

త్యాగరాజు భిక్షాటన

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో త్యాగరాజ భిక్షాటన కమిటీ ఆధ్వర్యంలో 58వ త్యాగరాజ భిక్షాటన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో ఆ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది 60 రోజులు పాటు ఈ కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భిక్షాటన కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం తండ్రి సాంబమూర్తి నగరంలో ఈ బిక్షాటన కార్యక్రమం ప్రారంభించి 58 ఏళ్ల పూర్తయ్యాయన్నారు. దీనిని పురస్కరించుకొని మార్చి 12 నుంచి 10 వరకు టౌన్‌హాల్‌లో సంగీత కళాకారుల చేత పాటకచేరి హరికథలు తదితర సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కుటుంబ కలహాలతో గిరిజన కులానికి చెందిన ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం జరిగింది. కొడవలూరు మండలానికి చెందిన బర్రె పూజకు మండలంలోని మల్లి కార్జునపురం గ్రామానికి చెందిన ఆకాష్‌తో ఏడాది కిందట వివాహమైంది. వివాహమైన కొద్ది రోజులు పూజ తన భర్త ఆకాష్ పుట్టింట్లోనే వున్నారు. అనంతరం భార్య పూజ ను తీసుకొని ఆకాష్ మల్లికార్జునపురంలో వచ్చి కాపురం ఉంటున్నారు. ఈ నెల 18వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆకాష్ రాత్రి 9 గంటలకు ఇంటికి వచ్చే సరికి భార్య పూజ చున్నీతో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తన కుమార్తె ఆత్మహత్యకు భార్య భర్తల మధ్య మన స్పర్ధలు కారణమని మతురాలు పూజ తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అష్ఫఖుల్లా ఖాన్ త్యాగాలు మరువలేనివి

ప్రజాశక్తి-నెల్లూరు :స్వాతంత్ర సమరయోధులు అమరవీరులు పండిత రాంప్రసాద్ బిస్మల్ , ,అష్ఫాఖుల్లా ఖాన్‌ల త్యాగాలు మరువలేనవని జిల్లా ఆవాజ్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 95వ స్మరణ సభను , ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ అధ్యక్షతన జరిగింది. ఆవాజ్, డివైఎఫ్ఐ, ఎస్ ఎఫ్ ఐ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ కకోరి కుట్ర కేసులో పండిత రాంప్రసాద్ బిస్మిల్ – అష్ఫాఖుల్లా ఖాన్ ఆనాటి బ్రిటిష్ పాలకులు ఉరి తీసారని, ఈ మాతభూమి విముక్తి కోసం దేశం ఐక్యత కోసం గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు అష్ఫాఖుల్లా ఖాన్ రామ్ ప్రసాద్ 'బిస్మిల్'ల స్నేహం ఎల్లప్పుడూ భారతదేశంలో మత సామరస్యానికి చిహ్నంగా ప్రేరణగా నిలుస్తుం దన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యతతో దేశంలోని మతోన్మాదాన్ని తరిమికొట్టాలన్నారు.ఆవాజ్ జిల్లా నాయకులు షేక్ రియాజ్, హుమయూన్, సర్దార్ ఆవాజ్ రూరల్ కార్యదర్శి మీరా, నగర కార్యదర్శి రియాజ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి. పి. నరసింహ, జిల్లా నాయకులు వంకదార శ్రీనివాసులు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు క్రాంతి, కార్తీక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరులో అష్ఫఖుల్లా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆవాజ్ నాయకులు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అశ్రపుల్ల ఖాన్ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. షైన్ ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లాడుతూ ఒక గొప్ప స్వాతంత్ర సమరయోధుడిగా దేశానికి సేవలందించారన్నారు. వక్ఫ్‌బోర్డు మెంబర్ సందాని, ముస్లిం వెల్ఫేర్ అధ్యక్షులు కరీముల్లా, కందుకూరు ఎండిఓ కమిటీ మౌల్వి నసీర్, ముస్తఫా, ఖాజీ సయ్యద్, నయీమ్ భాష, సుల్తాన్, బాజీ పాల్గొన్నారు.



కందుకూరులో..

పాత కక్షలతో దాడి

ప్రజాశక్తి-రాపూరు :మండలంలోని పంగిలి గ్రామంలో వల్లపు చిన్నయ్యపై అదే గ్రామానికి చెందిన తిరుపతి శంకరయ్య కత్తితో దాడి చేశాడు. పాత కక్షలు కారణంగానే దాడి చేశాడని పోలీసులు విచారణలో తేలింది. గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం 108 లో నెల్లూర్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు శంకరయ్యను అదుపులోనికి తీసుకున్నారు.కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్మశానానికి దారి చూపరూ..

ప్రజాశక్తి-రాపూరు : పట్టణంలోనిహరిజనవాడ, అరుంధతి వాడ, శ్మశానానికి, దారి చూపించాలని ఎంపిటిసిలు రేవూరు రామ చంద్రయ్య, సుందర్ రాజులకు స్థానికులు వినతిపత్రాలు సమ ర్పించారు. గత 40,50 సంవత్సరాల నుండి, దారి లేక ఇబ్బంది పడుతుంటే, రాపూర్ గ్రామస్తుడైన ఏటూరి శ్రీహరి రెడ్డి, తన పట్టా భూమిలో సర్వేనెంబర్ 365లో, 7 సెంట్లు భూమిను విరాళంగా ఇచ్చి ఉన్నారు. భూమికి సంబంధిత అధికారులు హద్దులు చూపాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి రేవూరి రామచంద్రయ్య, వైసీపీ నాయకులు రేవూరు చిరంజీవి పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. పట్టణంతోపాటు కందుకూరు, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల నుంచి అధిక సంఖ్యలో క్రైస్తవ సోదర, సోదరీమణులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, కొండపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం, దైవ ప్రసంగీకులు జడ వసంతబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తోటి వారి పట్ల ప్రేమ, దయ, జాలి కలిగి ఉండాలన్న ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఎస్సీలలోని అత్యంత పేదలను గుర్తించి, వారికి ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెట్టిన చంద్రబాబు నాయుడుని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎంఎల్ఎ స్వామి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. అనంతరం నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి సొంతంగా 480 మంది మహిళలకు చీరలు, 20 మంది పాస్టర్లకు దుస్తులు అందజేశారు. రెబ్బవరపు మాల్యాద్రిని అభి నందించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పాల్గొన్నారు.



అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రం : టిడిపి

ప్రజాశక్తి -కందుకూరు :ప్రతిరోజు అప్పు తేవడం, సొంత మనుషులకు, పార్టీ కార్యకర్తలకు పప్పు బెల్లాలలాగా పంచి పెట్టడం తప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాధించిన ఘనత ఏమీ లేదని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 25వ వార్డు, గుర్రంవారిపాలెం ప్రాంతంలో సోమవారం ఆయన పార్టీ నేతలతో కలిసి పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వ వైఫల్యాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డులో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, వార్డు నాయకులు కొమ్మి ప్రవీణ్, గుర్రం మల్లికార్జున, ముప్పాళ్ళ శ్రీను, మురుకొండ రామారావు, గొంది మాధవరావు, ముచ్చు ఓంకారం, పెంట్రాల సుబ్బారావు, వీరబాబు, బత్తిన మాల్యాద్రి పాల్గొన్నారు.



కందుకూరులో...

ప్రజాశక్తి -లింగసముద్రం : కందుకూరు టిడిపి నియోజకకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వర రావు ఆదేశాలతో మండలంలోని విశ్వనాథపురంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, క్లస్టర్ ఇన్‌చార్జీ, విశ్వనాథపురం గ్రామా సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు,గ్రామా పార్టీ అధ్యక్షులు ఉన్నం రమేష్, టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు గోపాలరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం రావణ కాష్టంలా మారిందని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాలన్నారు. యూనిట్ ఇన్‌ఛార్జీ నీలం బ్రహ్మారెడ్డి, టిడిపి నాయకులు పెద్ద చెంచయ్య, చాగంటి మాలకొండయ్య,మనోజ్,పూరిమిట్ల మాల్యాద్రి, రామారావు,బొల్లినేని సుబ్బారావు పాల్గొన్నారు.



లింగసముద్రం మండలంలో..

ఎపి యానాదుల సంక్షేమ సంఘం

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బి.ఎల్ శేఖర్, ఏకుల సుబ్రహ్మణ్యం ఎన్నికైయ్యారు. సోమవారం స్థానిక సంతపేట ప్రాంతంలోని ప్రధాన కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యానుదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బిఎల్ శేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడమల రామచంద్రయ్య హాజరై మాట్లాడారు. జిఒ నెంబర్ 52 వల్ల జరిగే అన్యాయంపై ఆయన మాట్లాడారు. నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా బిఎల్ శేఖర్ , చైర్మన్ తలపల చంద్రమౌళి ని, ప్రధాన కార్యదర్శిగా ఏకుల సుబ్రహ్మణ్యం ని,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇండ్ల కుమారిని ఎన్నుకున్నారు.

బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం పంచాయితీలో మండల పరిషత్ నిధులు ద్వారా రెండు బోర్లను సోమవారం వేశారు. పంచాయితీలోని జంపాలవారిపాలెం వద్ద ఒకటి,వేంకటేశ్వర స్వామి గుడి వద్ద ఉన్న బిసి కాలనీల్లో మరోకటి వేశారు. ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఎంపిపి పెన్నా కృష్ణయ్య చోరవ చూసి బోర్లు వేసేల్లా చర్యలు తీసుకున్నారు. దీంతో వార్డు మెంబర్ రామారావు,వైసిపి నాయకులు మట్టే మాల్యాద్రి, కోనూరు శివరామయ్య,వల్లూరు మాల్యాద్రి,ముప్పరాజు పెద్దన్న కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డికి,ఎంపిపి పెన్నాకృష్ణయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు

'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో కందుకూరు ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాలోని దగదర్తి మండలంలో ఆదివారం జరిగిన చెకుముకి పోటీలలో ఆక్సఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఏ విష్ణు ప్రియ, ఐ నతి, కే షన్విత, హాస ిని లు ఉన్నారు. వారిని పాఠశాల చైర్మన్ భాస్కరరావు అభినందించారు. పాఠశాల డైరెక్టర్ బాల భాస్కర్ మాట్లాడుతూ ఎక్కడైనా విజయం సాధించాలి అంటే ఒక సాధన మీదనే మనసంతా నిలపాలని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజీ డైరెక్టర్ బి నరేంద్ర, ప్రిన్సిపాల్స్ రామారావు, మల్లికార్జున, పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలు ఈనెల 20, 21 తేదీల్లో కడపలో జరుగుతాయన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సంధానికి సన్మానం

ప్రజాశక్తి -కందుకూరు :జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులుగా నియమితులైన బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి ఎస్‌కె సంధాని బాషకు కందుకూరు ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానం జరిగింది. వెల్ఫేర్ అధ్యక్షులు కరీముల్లా సిఎం జగన్మోహన్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వెల్ఫేర్ సెక్రెటరీ రహీం, సుల్తాన్, సయ్యద్, బాజీ, నయీమ్ బాషా పాల్గొన్నారు.

సైనికులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు వద్దగల దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులు సోమవారం దేశ సరిహద్దుల్లో ఉన్న సైనికులకు రూ.10,685 నగదు సహాయార్థం ట్రస్ట్ అధ్యక్షులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికులు రాత్రింబవళ్లు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రక్షణ కల్పిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహిస్తూ దేశభక్తిని చాటుకుంటున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఇందుపూరు అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ నాగార్జున, టీచర్ పెంచలబాబుయాదవ్ తదితరులున్నారు.

ఎంపిడిఒ కార్యాలయంలో ఆడిట్

ప్రజాశక్తి-వరికుంటపాడు : 2021–22 సంవత్సరాలకు సంబంధించిన జరిగిన జమా ఖర్చులపై జిల్లా స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ శాఖలకు ఆడిట్ చేపట్టారు. సోమవారం మండల పరిధిలోని 24 పంచాయతీలు మండల అభివృద్ధి కార్యాలయంలో జరిపిన ఆడిట్ నిధులపై జమా ఖర్చులపై ఆడిట్ నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా జనరల్ 14 ఫైనాన్స్ 15 ఫైనాన్స్ హ్యూమన్ వెల్ఫేర్ హెల్పర్ ఫండ్స్ జరిపిన జమా ఖర్చులు ఏ విధంగా ఖర్చు చేశారు వాటి వాటిపై రికార్డులపై ఆడిట్ జరుగుతుందన్నారు. గుర్తించిన వాటిపై సమగ్ర నివేదిక తయారు చేసి సంబంధిత అధికారులకు అందజేసి పంచాయతీ కార్యదర్శులు మండల అభివృద్ధి కార్యాలయానికి అందుబాటులో ఉండాలని ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ భాస్కరరావు, ఆడిట్ టీం సభ్యులు రామకృష్ణ, వసుంధర పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చేయూతపై సమీక్ష

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల స్థానిక స్త్రీనిధి భవనంలో సోమవారం వైఎస్ఆర్ చేయూత పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పథసంచాలక శాఖ దుత్తలూరు ఏపిఎం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ చేయూత పథకం కింద లబ్ధిదారులకు పశువులు, గొర్రెలు లాంటి వాటి ద్వారా అభివృద్ధి చెందాలని తెలిపారు. వైఎస్ఆర్‌కెపి ఏపిఎం వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం కూడా అదే కావడంతో మన మండలంలోని చేయూత లబ్ధిదారులందరూ స్వతంత్ర జీవనం కొనసాగేలా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వరికుంటపాడు, పెద్దిరెడ్డిపల్లె వెలుగులో వైద్యులు నాగార్జున, రాఘవేంద్ర శర్మ, వైఎస్ఆర్‌కెపి సిసిలు గ్రామ వెలుగు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నూతన దంపతులకు బొల్లినేని ఆశీర్వాదం

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని పోలంగారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గడ్డం భీమాంజనేయులు కుమారుడు అశోక్ వివాహానికి ఆదివారం ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. పోలంగారిపల్లి, సీతారామపురం సర్పంచులు ముత్యాల వెంకట సుబ్బయ్య, కొండవీటి భాగ్యమ్మ, మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, జాఘవా, అబ్బిరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి రఘురామయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సుమన్ తదితరులున్నారు.

విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరులో కొరివి వంశీయుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంకమ్మ పోలేరమ్మ దేవతల ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠ ఎంతో వైభవంగా నిర్వహించారు. కుంభాభిషేకం, వివిధ రకాల హోమాలు, పూజలు, నిర్వహించి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ చేశారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి అన్నప్రసాదాలు స్వీకరించారు.

జీతాల కోసం 108 సిబ్బంది ఎదురు చూపు..



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : గడిచిన మూడు నెలల నుండి 108లో పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు రాక అవస్థలు పడుతున్నట్లు సిబ్బంది సోమవారం నిరసన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 108 వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర సమయంలో 108 సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీనిచ్చారని, అయితే నేటికీ హామీని నెరవేర్చలేదని సిబ్బంది వాపోయారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నామని క్రిస్మస్, సంక్రాంతి పండుగలు దగ్గరలో ఉన్నాయని ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు మంజూరు చేయాలని 108 సిబ్బంది కోరుతున్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : దగదర్తిలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన ఎఎస్‌పేట జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి హైస్కూల్ పేరు ప్రతిష్ఠలు నిలబెట్టారని తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో టి హితేష్ వర్ధన్, డి హర్షవర్ధన్, టి జశ్వంత కుర్చి ఉపాధ్యాయులు టి.దోరాబాబు పాల్గొన్నారు. ఈ మేరకు టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ హమీద్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ఉచితంగా కాన్పు

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యాన మేరకు కావలి పట్టణం ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో కావ్య.రమాదేవిచారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇస్లాంపేటలో నివాసం ఉంటున్న నిరుపేద షేక్.జబీనా కుమార్తె హబీ మున్నీసా అనే నిండు గర్భిణికి 14వ తేదీన ఆపరేషన్ చేసి, సోమవారం తల్లీబిడ్డను క్షేమంగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పరిస్థితి గురించి ఆనంద్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ టి.మాధవిలత, డాక్టర్ కె.ఆనంద్‌కుమార్‌లకు తెలియజేసిన వెంటనే ఆపరేషన్‌కు తమ కావ్య.రమాదేవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత ఆపరేషన్ చేసి నేడు తల్లీబిడ్డను క్షేమంగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 18వ వార్డు కొత్త శివాలయం వెనుక జాయింట్ తోట పక్కన గోచిపాతల.శ్రీనివాసులు, ధనలక్ష్మి కుటుంబ సభ్యులకు హ్యాపీ సేవాసంస్థ సభ్యులు సోమవారం రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ గత 6సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిని మంచానికే పరిమితమై దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న హ్యాపీ సేవా సంస్థ నివాసం ఉంటున్న కట్ట.సోయల్ రాజ్, కారు డ్రైవర్ షేక్.రెహమాన్ బాషా ద్వారా రూ.3వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశామన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల స్థితి గతులను గమనించి పిజియోథెరపీ చేయించడానికి దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఫనీబాషా, ఉపాధ్యక్షులు విజయ్.దేవకొండ, షేక్.రెహమాన్ తదితరులున్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట గిరిజన కాలనీలో సోమవారం నిరుపేద గిరిజన కుటుంబాలకు కాండ్ర సతీష్, సాయిచంద యువ నేస్తం ద్వారా స్థానిక ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు శంకర్ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకట పతి మాట్లాడుతూ వర్షాకాలంలో చలిగాలులు విపరీతంగా ఉన్న నేపథ్యంలో గ్రామంలోని నిరుపేద గిరిజన కుటుంబాలను తాము గుర్తిస్తున్న విషయాన్ని కాండ్ర సతీష్ నాయుడు దృష్టికి తీసుకుపోగా వెంటనే వారు స్పందించి దుప్పట్లు అందజేసి ఆదుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పేట్ల ప్రత్యూష్, శ్రీనివాసులు, పాస్టర్ ప్రేమ్ కుమార్, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో జగనన్న క్రీడాసంబరాలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని మండల పరిషత్ అధ్యక్షుడు కేత వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్‌టిఆర్ కళాశాల ప్రాంగణంలో జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కల్పించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి ఒక మూల కారణమని తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదినం రోజున 21వ తేదీ విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కృపాకర్ నాయుడు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాఘవేంద్రకు అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి-కలిగిరి : జిల్లాలో పలువురు టిడిపి నేతలకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ టిడిపి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు బిసిసెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర పేర్కొన్నారు. అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధిగా ఉన్న తనకు పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారని తెలిపారు.

కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, నిర్విఘ్నంగా జనసేన ఆత్మకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ అన్నారు. పవనన్న ప్రజాబాట 37వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మేదర వీధి ఎసిటి కాలనీ ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ సాగించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వంశీ, రాజేష్, శ్రీను, నాగేంద్ర, భాను, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల వర్ధంతి



మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు
స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫఖుల్లా ఖాన్, పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ మండల ఉపాధ్యక్షులు రహమతుల్లా మాట్లాడుతూ భారతదేశాన్ని ఆంగ్లేయుల చెర నుండి విముక్తి చేయాలని అతి పిన్నవయస్సులో ఉరి కంభాన్ని ముద్దాడిన గొప్ప యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఆవాజ్ మండల కార్యదర్శి గౌస్‌బాషా, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కోవూరు : పండిత్ రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫఖుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా కోవూరు సీతా పోలయ్య ఆఫీస్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ మెంబర్ చాన్‌బాషా మాట్లాడుతూ పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫఖుల్లాఖాన్ కులాలకు మతాలకు అతీతంగా స్వాతంత్ర ఉద్యమంలో ఒకే రోజు ఇద్దరినీ ఉరి తీయబడ్డారు. ఉరి తీసే ముందు నా దేశం కోసం నేను ఎన్నిసార్లు ఉరికంభం ఎక్కే దానికి కూడా సిద్ధంగా ఉన్నానని చెప్పి ఉరితాడును ముద్దాడి మెడలో వేసుకున్నారు. అటువంటి మహా నాయకుల ఆశయ సాధన కోసం యువత ఎంతైనా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ సర్దార్ అహ్మద్ ఖాదర్ బాషా, కాలేషా, జానీ బాయ్, ఎస్‌కెబాబు, అఫ్రోజ్, మా బాషా, కరీముల్లా, గౌస్ బాషా, హుమయున్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : అష్ఫఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మల్ ఖాన్ వర్ధంతిని ఆవాజ్ మండల ప్రధాన కార్యదర్శి పి.యస్థాని ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల హిందీ పండిట్ కౌసర్, ఎస్‌డబ్ల్యూఎఫ్ డెలికేట్ పి.హయత్ బాషా ఎల్కె ప్రసాద్, మస్తాన్‌అల్తాఫ్, షరీఫ్, అమీర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : దేశం కోసం చిన్న వయసులోనే అశువులు బాసిన సమర యోధులు టీ పండిట్ రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫఖుల్లాఖాన్‌ల వర్ధంతిని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం అవాజ్ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన భారతమాత ముద్దుబిడ్డలని అభివర్ణించారు. వారి జీవితం భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో అవాజ్ మండలి కమిటీ సభ్యులు షేక్ నాయక్, షేక్ దస్తగిరి, షేక్ ఖాదర్‌బాషా, కాకు వెంకటయ్య, పర్వీన్ బాషా, చక్రవర్తి బషీర్ పాల్గొన్నారు.

ఇసుక అందించాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్
ఆత్మకూరు పట్టణంలోని ప్రజలు ఇసుక కోసం ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని మండలం ఎపి రైతు, కౌలు సంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్, గంటా లక్ష్మీపతి సోమవారం తహశీల్దార్ లక్ష్మీ నరసింహంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని బొగ్గేరువాగు నుంచి ఇసుకను ఆత్మకూరు పట్టణంలో ఇళ్ల నిర్మించుకోడానికి ఉపయోగించుకుంటున్నా రని తెలిపారు. ఈ ప్రక్రియ గత కొంతకాలం నుంచి జరుగుతుందనీ, రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలకం స్థానిక గ్రామాల నుంచి గ్రామ సచివాలయానికి సమాచారమిచ్చి తోలుకోవచ్చని ప్రకటించారని తెలిపారు. కానీ అమ్మేవారు మండలంలో తిరుణాల తిప్ప, ఎడవల్లి గ్రామాల వద్ద ఇసుక బీచ్‌లు, బొగ్గేరు వాగులో ఉన్నాయన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు వ్యక్తులు బొంగేరు రీచ్‌లన్ ఆక్రమించుకొని పట్టా భూములు ఉన్నాయని ఇసుక లకం చేయరాదని చెబుతున్నారన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఇళ్ల నిర్మాణాలు చేస్తున్న ప్రజలు ఇసుక కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఈ విషయం పరిశీలించి సమస్యను పరిష్కరించాలని, బొగ్గేరు ఆక్రమణలను తొలగించాలని కోరినట్లు తెలిపారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మద్యం పట్టివేత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరులో సోమవారం ఉదయగిరి సెబ్ అధికారి రవీంద్ర దాడులు నిర్వహించి మద్యాన్ని పట్టుకున్నారు. పొంగూరు గ్రామానికి చెందిన కృష్ణయ్య తన ఇంటి వద్ద విక్రయిస్తున్న 13మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందుతుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

విద్యుత్‌ను పొదుపు చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కావలి : విద్యుత్‌ను ప్రతిఒక్కరూ పొదుపుగా వినియోగించాలని విద్యుత్ పొదుపువల్ల ఒకవైపు ఇంధనం, మరొకవైపు ధనం ఆదా చేయవచ్చని కావలి ఆర్‌డిఒ వికె.శీనానాయక్ పిలుపునిచ్చారు. విద్యుత్ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక ఎపిఎస్‌పిడిసిఎల్ విద్యుత్ డివిజనల్ కార్యాలయం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు విద్యుత్ పొదుపుకు సంబంధించిన నినాదాలతో కావలి పట్టణ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్‌డిఒ వికె.శీనానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో అవసరం లేకుండా వాడుతున్న కరెంటును ఆదా చేసుకోవాలన్నారు. అనవసరంగా వెలుగుతున్న వేసి ఉన్న కరెంటు స్విచ్‌లను ఆపివేయాలన్నారు. నాసిరకం విద్యుత్ పరికరాలను వాడడం వల్ల లూజు కనెక్షన్స్ ఏర్పడి తద్వారా విద్యుత్ ఎక్కువగా వృథా అవుతుందని తెలిపారు. అలాంటప్పుడు ఇళ్లలోను, కర్మాగారాల్లోనూ స్టార్‌రేటెడ్ విద్యుత్ పరికరాలనే బిగించుకుని కరెంటును ఆదాచేసి, ఇంధన పొదుపును చేయాలన్నారు. వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా నూతనంగా మార్కెట్ కొస్తున్న విద్యుత్ ద్విచక్ర వాహనాలనే వాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా డివిజనల్ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) ఇంజినీర్ విజయకుమార్‌రెడ్డి, డి.ఇ.ఇ.(ఆపరేషన్)భాను నాయక్ మాట్లాడారు. ఈ ర్యాలీలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లు, కార్యాలయ సిబ్బంది, వినియోగదారులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు.

అక్రమ ఓటర్లను వెలికి తీయాలి

ప్రజాశక్తి-కోవూరు : టీచరు, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో రెండో విడత ఓటర్ల నమోదుకు సంబంధించి అక్రమ ఓటర్లను నివారించేందుకు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజావలీ డిమాండ్ చేశారు. టీచర్ ఓటు నమోదుకు సంబంధించి పిఎఫ్ ఖాతాలు కలిగి ఉండాలని, బ్యాంకు ద్వారా టీచర్లు శాలరీ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మెమో జారీ చేసింది. ఈ మెమో ప్రకారం పరిశీలన చేయాలని యుటిఎఫ్ మండల కమిటీ తరపున తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోవూరు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, శేఖర్ బాబు, మాలకొండయ్య, రెహమాన్, పిఐటి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు గండవరపు శేషయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'గడప గడపకు'



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వేదిక అని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చేజర్ల మండలం నెర్నూరు సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకున్న సమస్యలు, అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు, అర్జీదారులతో కలసి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా పనిచేయాలనే ఉద్దేశ్యంతోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని, దీని ద్వారా గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వం అందచేస్తున్న లబ్ధితో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు వీలు కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా సిబ్బంది చొరవ చూపుతున్నారని తెలపారు. కానీ నిర్ణీత గడువులోపే సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తోమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, మండల అధ్యక్షురాలు బాలిరెడ్డి రమాదేవి, సొసైటీ అధ్యక్షులు బి.వీరరాఘవరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పసుపుపంట రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మెట్ట మండలాల ప్రధాన జీవనాధారమైన పసుపు పంట రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ ఎడిఎ కార్యాలయం ఎదుట పసుపు రైతులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి, సీతారాంపురం, వరికుంటపాడు మండలాల రైతులు 800 ఎకరాల పసుపు పంటను అధిక వడ్డీలతో నగదు తాకట్టు పెట్టి లక్ష 50 వేల రూపాయల ఖర్చుతో పసుపు పంటను గంపెడు ఆశతో వేసుకున్నారన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంట చేతికి వస్తున్న తరుణంలో దుంపకొల్లు రావడం రాత్రి ఇబ్బందులకు గురిచేసిందని గత సంవత్సరం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగిన గ్రామంలో వ్యవసాయ సిబ్బంది పర్యటన చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నకు జరిగిన నష్టాన్ని వ్యవసాయ సిబ్బంది గుర్తించకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం (ఫైల్)

నేడు పోలేరమ్మ ఉత్సవాలకు తొలి చాటింపు

ప్రజాశక్తి-అల్లూరు : అల్లూరు ప్రజల ఇలవేల్పు శ్రీ పోలేరమ్మ ఉత్సవానికి మంగళవారం ఊరు ఆధ్వర్యంలో తొలి చాటింపు వేస్తున్నట్లు సోమవారం గ్రామపెద్దలు తెలిపారు. మంగళవారం సాయంత్రం చాటింపులో భాగంగా అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడుతారని తెలిపారు. గ్రామం సుభిక్షంగా ఉండాలనే దృక్పథంతో అమ్మవారి ఆలయం వద్ద సాంప్రదాయబద్ధంగా చాటింపు వేస్తారని తెలిపారు. ప్రతి ఏటా ఆయన దగ్గరుండి అమ్మవారి ఉత్సవాన్ని ఆనవాయితీగా నిర్వహిస్తున్నారని పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలు, పాడిపంటలు, గొడ్డు, బిడ్డ సుభిక్షంగా అలాగే ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టడం జరుగుతుందని గ్రామపెద్దలు వివరించారు. కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

పెన్షన్ ఇప్పించండి సారూ..!

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామంలో షేక్ ఖాదర్‌బాషా అనే వ్యక్తికి 75 సంవత్సరాలు నిండి ఉన్నా ఇంతవరకు పెన్షన్ రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఎన్నిసార్లు సచివాలయం చుట్టూ తిరిగిన వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అడిగినా తాను పెన్షన్ కొట్టాను.. వస్తుందని సమధానం చెప్తున్నాడే కానీ పెన్షన్ అయితే రావడం లేదని ఆవేదన చెందుతున్నాడు. సచివాలయంలో ఎవరు డబ్బులు ఇస్తే వారికి పని జరుగుతుందని, తనకు మాత్రం ఎలాంటి న్యాయం జరగలేదని తెలిపారు. ఇలాంటి దుర్మార్గపు చర్యలు చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్‌పై ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సోమవారం ఎంపిడిఒ విజయభాస్కరరావుకు వినతిపత్రం అందజేశాడు.

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు గ్రామంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి చైల్డ్ ఫండ్ ఇండియా సభ్యులు సోమవారం పౌష్టికాహారం అందజేశారు. ఈ పౌష్టికాహారం లక్ష్మీ కోటయ్య మెమోరియల్ సొసైటీ, వన్ స్టాఫ్ సెంటర్ వారి సహకారంతో 30 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్‌పి సురేఖ వారి టీం, ఒఎస్‌సి కోఆర్డినేటర్ ఎన్.ప్రశాంతి వారిటీమ్, అంగన్‌వాడీ టీచర్ జి.నీరజ, ఆశ వర్కర్ ఉష పాల్గొన్నారు.

నేడు పాస్‌పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట మండలం కునలమ్మపాడు గ్రామ రైతులకు మంగళవారం ఉదయం 10 గంటలకు ఆత్మకూరు మున్సిపల్ ఆఫీస్‌లో జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష రీ సర్వేలో భాగంగా మొదట విడతగా అన్ని సక్రమంగా ఉన్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు సోమవారం ఆ గ్రామ రెవెన్యూ కార్యదర్శి హజరత్తయ్య తెలిపారు. మండలంలోని కునలమ్మ పాడు, హసనాపురం గ్రామాల మండల అధికారులు ఆయా గ్రామాలప్రజలు పాల్గొనాలని తెలియజేశారు.

ఫుట్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు చిత్తూరు జిల్లా పూతలపట్టులో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో విద్యార్థులు మూడవ స్థానం సాధించారని పిడి మురళి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెడ్ మాస్టర్ భీమేశ్వరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



సొసైటీ అధ్యక్షులుగా కల్లూరి రమణారెడ్డి

పలుచోట్ల ప్రమాణస్వీకారోత్సవాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : కొట్టాలపల్లి సొసైటీ అధ్యక్షులుగా కల్లూరి రమణారెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో కోపరేటివ్ బ్యాంక్ సూపర్‌వైజర్ బయపురెడ్డి, సురేంద్రరెడ్డి, రమణారెడ్డి డైరెక్టర్లు మేరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పిన్ని బోయిన నరసింహులుతో ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అర్హులైన వారికి బ్యాంకు ద్వారా రుణాలు అందేలా పని చేస్తానని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గం ప్రచార కార్యదర్శ శాంతి కుమారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, గడియాల్చి ఎస్థాని, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆయనను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. పలువురు రైతులు నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సిఇఒ పోలయ్య, సర్పంచులు కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, గౌస్ మొహిద్దీన్, కొల్లిబోయిన కృష్ణ, నాయకులు కృష్ణారెడ్డి దారపనేని చెన్నయ్య, పెంచలయ్య, సుందరిబాబు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక మద్దూరుపాడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా వైసిపి యువ నాయకుడు సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్ కావలి ఎంఎల్‌ఎ సమక్షంలో మొత్తం 20మంది డైరక్టర్లతో సహా నూతన పదవీ స్వీకార ప్రమాణాలు చేశారు. గౌరవ చైర్మన్‌గా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, చైర్మన్‌గా ప్రసాద్‌యాదవ్, వైస్ చైర్మన్‌గా వూటు శ్రీకాంత్‌రెడ్డి పదవులు చేపట్టారు. డైరక్టర్లుగా 8మంది మహిళలు, మరో 5మంది పురుషులు, నలుగురు ప్రభుత్వ అధికారులతో పాటు మొత్తం 20మంది నూతన పదవులు చేపట్టారు. డైరక్టర్లుగా మహిళల నుండి గుమ్మడి లక్ష్మి, ఎల్లు మధులత, ఆకుల షాలోమ్ సుమ, తాటిచెర్లపద్మ, కాకుమూడి భారతి, గూడల సుచరిత, పర్వీన్‌జాని, పురుషుల నుండి కోసూరు శేఖర్, తాళ్లూరు రాజశేకర్, బిజ్జం శ్రీనివాసులురెడ్డి, కోడూరు శ్రీకాంత్, తటవర్తి వెంకటరమణయ్య, ఓగిరాల సుధాకర్‌లు నూతనంగా పదవులు సాధించగా, వీరితోపాటు సర్యాయపాలెం పి.ఎ.సి.ఎస్. చైర్మన్ తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ ట్రేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్, కావలి వ్యవసాయ సహాయ సంచాలకులు, కావలి మున్సిపాలిటీ ప్రత్యేకాధికారులు ఈ కమిటీలో చోటు చేసుకుంటారు. ఎంఎల్‌ఎ రామిరెడ్డి మాట్లాడుతూ కావలి మండల యువత అధ్యక్షుడిగా ఉన్న సన్నిబోయిన ప్రసాద్‌ను ఎంపిక చేశామన్నారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసులు, సిబ్బంది, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ రవాణా

ప్రజాశక్తి-కొడవలూరు
కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి యల్లాయపాలెం పంచాయతీలో రామాపురం సిజెఎఫ్ఎస్ భూముల్లో దళిత గిరిజనులను భయపెట్టి అక్రమంగా చేసిన ఎర్రగ్రావెల్ దందా దాదాపుగా రూ.300కోట్లు పైమాటే అని అధికారులు, ఎంఎల్‌ఎ చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అమరేంద్ర రెడ్డి, చెముకుల చైతన్య కష్ణ, చక్కా మదన్ మోహన్, ఎంపీటీసీ గరికిపాటి రాజేంద్ర, భూలోకం విజయ కుమార్, కరకటే మల్లికార్జున, జొన్న శివకుమార్, చెముకుల వెంకయ్య, మాగుంట సతీష్ రెడ్డి, బొడుగు శ్రీనివాసులు, కొండయ్య, కోడూరు సుబ్బారెడ్డి, కేతు వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి ఎంపిడిఒ హెచ్చరికలు

ప్రజాశక్తి-ఉదయగిరి : సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు విధులపై నిర్లక్ష్యం వీడాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో మండల పంచాయితీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ సంబంధించిన అకౌంట్స్‌ను అందరూ కార్యదర్శులు వెంటనే ఓపెన్ చేయాలన్నారు. జెఎస్ఎస్‌కి సంభదించిన అన్ని టాస్క్‌లలో 100 శాతం ఉండాలని పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. సచివాలయం సిబ్బందితో బయోమెట్రిక్ 100 శాతం హాజరు వేయించాలని, లేకపోతే జీతాలు కట్ చేయాలన్నారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగుల ఎక్కువ సెలవులు పెడుతున్నారని డిడిఒలు గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. వాలంటీర్ ఖచ్చితంగా వారంలో 3 సార్లు హాజరు ఉండేలా సచివాలయ పరిధిలో చేపడుతున్న సర్వేలలో ఎక్కువ మంది నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విధంగా కొనసాగితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయం సిబ్బందికి వాలంటీర్లకు క్రమశిక్షణ అవసరమని వీధులపై నిర్లక్ష్యంను వీడాలని లేని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్ సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లను అడిగి ఉన్నారని వెంటనే అందివ్వాలన్నారు. ఈ సర్వీస్ నగదును వెంటనే బ్యాంక్‌లో కట్టాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో హౌస్ టాక్స్ కలెక్ట్ చేయాలన్నారు. గ్రామపంచాయతీలో ప్రతిరోజు శానిటైజేషన్ చేపట్టి స్పందనను మధ్యాహ్నం 3 నుండి 5 వరకు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మండల కో–ఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ క్రాప్ట్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా సంబంధిత రైతు భరోసా కేంద్రాల గ్రామ వ్యవసాయ నాయకులు, ఎంపిఇఒల ద్వారా ఈ క్రాప్ట్ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు తెలిపారు. సోమవారం మండలంలోని అప్పారావు పాలెం ఆర్‌బికె పరిధిలోని అప్పారావుపాలెం గ్రామంలో ఈ క్రాప్ట్ పంట నమోదును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కిషోర్‌బాబు మాట్లాడుతూ మండలంలోని పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా, సంబంధిత రైతు భరోసా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా ఎంపిఇఒల ద్వారా ఈ క్రాప్ట్ పంట నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. నాయకులు పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, గ్రామ వ్యవసాయ సహాయ కురాలు డి.అర్చన, విఆర్ఒ రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-కొండాపురం : తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు అన్నారు. సోమవారం ఆయన కొండాపురం మండలంలోని సచ్చివోలు, ఎర్రబాలెం, పార్లపల్లి గ్రామాల్లోని పొలాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మినుము, మిరప, పొగాకు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 2015లో ఇలాంటి విపత్తు వచ్చినప్పుడు తాను ఎంఎల్‌ఎగా ఉన్నప్పుడు రాష్ట్ర కేంద్రం బృందాలను తీసుకొచ్చి పంట నష్టపోయిన ప్రాంతాలలో నప్పుడు పర్యటించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. పెద్ద ఎత్తున తుపానుతో పంట నష్టం తిని రైతులు బాధపడుతుంటే ఇప్పటి వరకు స్థానిక ఎంఎల్‌ఎ ఏ ప్రాంతంలో కూడా పర్యటించిన దాఖలు లేవని విమర్శించారు. టిడిపి మండల కన్వీనర్ తలపనేని లక్ష్మీ నరసింహ, మాజీ మండల కన్వీనర్ చెరుకూరి వెంకటాద్రి, ఏరవ కృష్ణయ్య, గద్దె రాగయ్య, నర్రా నారాయణ, మందపల్లి మాధవరావు, దాసరి అశోక్, కుంకు తిరుపతినాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇష్టానుసారంగా ఆవుల వేలం

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని చింతలదేవి మిశ్రమ పశుగణాభివృద్ధి కేంద్రంలో సోమవారం ఆవులు, గొర్రెలు వేలాన్ని అధికారులు నిర్వహించారని రైతులు ఆరోపిస్తున్నారు. మొత్తం 87 ఒంగోలు జాతిఆవులు, 265 జూడిపి గొర్రెలను వేలం వేశారు. ఎటువంటి ప్రచారం లేకుండా చేశారని రైతులంటున్నారు. గతంలో రూ.100 నుండి వేలం ప్రారంభించే వారని ఈసారి రూ.1000 నుండి ప్రారంభించారని తెలిపారు. ఈ విషయంపై డిడి పెద్దస్వామిని వివరణ కోరగా అలాంటివేమి లేదని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించినట్లు తెలియజేశారు.

మత్స్యకార భరోసా యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
రాష్ట్ర జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథులుగా మైపాడులో జరగబోయే మత్స్యకార భరోసా యాత్రను జన సైనికులు జయప్రదం చేయాలని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పవన్‌కళ్యాణ్ యువత అధ్యక్షులు, మండల అధ్యక్షులు గుడి హరికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మైపాడు సముద్ర తీరాన బహిరంగ సభ జరగబోయే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ మత్స్యకారులకు పెద్ద పేట వేస్తుందని భరోసా కల్పించారు. జనసేన జిల్లా అధికార ప్రతినిధులు కారంపూడి కృష్ణారెడ్డి, కలువాయి సుధీర్, జనసేన నాయకులు వై.రవికుమార్, మాధవరెడ్డి, మోహన్ రెడ్డి, వెంకీ, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ వివాదాలకు స్వస్తి..

ప్రజాశక్తి-కొడవలూరు : రీ సర్వేతో గ్రామాల్లో భూ వివాదాలకు పూర్తిగా స్వస్తి చెప్పేసినట్టేనని ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని నార్తురాజుపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్షణ పథకం కింద రైతులకు సోమవారం పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, తహశీల్దారు రమాదేవి, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలి జ్యోతి, సరోజనమ్మ, జి.వసంతకుమారి, లక్ష్మి, బి.సుప్రియ పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు సోమవారం కావలి పట్టణ 15వ వార్డు ముసునూరులో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నేతలు ముసునూరులోని ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు మాట్లాడుతూ టిడిపి హయాంలోనే రోడ్లు గానీ, విద్యుత్ లైట్లు గానీ నిర్మించినవేనని తెలిపారు. అయితే వైసిపి ప్రభుత్వం వచ్చాక తమను పట్టించుకోలేదన్నారు. గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబు రావు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, సింగమనేని హరిబాబు, నలమోతు శ్రీనివాసులు, తుమ్మల హరీష్, కమతం శ్రీను, తోట వెంకటేశ్వరరావు, రావినూతల వెంకటేశ్వర్లు, ఏగురి చంద్రశేఖర్, షేక్ మస్తాన్, పూడిపర్తి మురళి, దార్ల శివకుమార్, చిట్టాబత్తిన మల్యాద్రి, అక్కిలిగుంట సూర్యప్రకాష్, వేటూరి శివ, తదితరులున్నారు.